జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 11 అక్టోబర్ 2026 పేజీలు:18




## శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

- ఆటపాటలతో సందడి చేసిన మహిళలు

**రామన్నపేట అక్టోబర్10 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2లో



# పూల సోయగాలతో గుంజలూరు లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి!

- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టిన ఆడపడుచుల వేడుకలు
- గుంజలు గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చివ్వెంల అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):**

చివ్వెంల మండలంలోని గుంజలూరు గ్రామంలో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు.

మిగతా 2 లో..

# ప్రతి పట్టభద్రుడినీ ఓటరుగా నమోదు చేయించండి

- రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపునకు కాంగ్రెస్ శ్రేణులు కదలాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి,తుమ్మల పిలుపు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):**

పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

మిగతా 2 లో..





# ఎమ్మెల్యే బిఎల్ఆర్ విన్నపానికి ...

# సై అన్న సర్కార్...!

- ఆయకట్టు రైతాంగానికి తీపికబురు చెప్పిన ప్రభుత్వం - ఈనెల 12న, ఎడమ కాలువకు సాగర్ జలాలు విడుదల

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**

సాగునీరు లేక నెర్రెలు వారి ఎండుతున్న పొలాలు... చెరువుల్లో కుంటల్లో నీరు లేక అడుగంటిపోతున్న భూగర్భ జలాలతో ఒట్టిపోతున్న బోర్లు... ఎల్ నినో ప్రభావంతో చలి పుట్టాల్సిన శీతాకాలంలో ఎండాకాలన్ని తలపిస్తున్న మండుతున్న ఎండలు..

మిగతా 2 లో..



# ఎమ్మెల్యే బిఎల్ఆర్ విన్నపానికి ... సై అన్న సర్కార్...!

మొదటిపేజీ తరువాయి

ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజల ఇక్కట్లను గమనించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) ప్రభుత్వానికి పరిస్థితిని విన్నవించడంతో... స్పందించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడంతో ఈ నెల 12న, సాగర్ ఎడమ కాలువకు కృష్ణా జలాలను విడుదల చేయాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇ ఎన్ సి అధికారులను ఆదేశించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు, తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఆయకట్టు రైతాంగం పేరుగాంచింది. కానీ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాల్లో సాగునీరు తగినంత లేకపోవడంతో పరిస్థితి భిన్నంగా మారింది. ముందుగానే సాగులోకి దిగిన రైతాంగం కళ్ళముందే పంటలు ఎండిపోతుంటే దిక్కుతోచని స్థితిలో అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తుండగా, భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటికి కటకట లాడాల్సిన దుస్థితి అనేక గ్రామాల్లో నెలకొంది. క్షేత్రస్థాయిలో నిత్యం పర్యటించే ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిస్థితిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, ప్రభుత్వానికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి :- తన అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి నీటి విడుదలకు సుముఖత తెలిపిన ప్రభుత్వానికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కృతజ్ఞతలు తెలిపారు. విడుదలైన నీటితో ముందుగా చెరువులు కుంటలు నింపుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లు రీఛార్జ్ అవుతాయని, నీటి వృధాను అరికట్టేందుకు రైతులు ప్రజలు కృషి చేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరారు.

# ప్రతి పట్టభద్రుడినీ ఓటరుగా నమోదు చేయించండి

మొదటిపేజీ తరువాయి

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించే కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని సూచించారు.ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి,మంత్రులు పాల్గొని పార్టీ నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి క్షేత్రస్థాయిలో పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

### నియోజకవర్గాల వారీగా కార్యాచరణ

జిల్లా స్థాయి సమావేశం అనంతరం ఐదు శాసనసభ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలని, తదుపరి మండల, గ్రామ స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులు సూచించారు. ప్రతి నియోజకవర్గానికి సీనియర్ నాయకుడిని ఇన్‌ఛార్జిగా నియమించి, వారి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.గతంలో ఓటరుగా నమోదైన పట్టభద్రులు సైతం ప్రస్తుత ఎన్నికల ప్రక్రియకు అనుగుణంగా తమ నమోదు స్థితిని పరిశీలించుకోవాలని, నిబంధనల ప్రకారం అవసరమైన నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న కుటుంబాల్లోని పట్టభద్రులను గుర్తించి, అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదయ్యేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ఇతర పట్టభద్రులను కలిసి పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టేందుకు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం ఉన్న కుటుంబం

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. దివంగత నాయకులు రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి వంటి నాయకుల కుటుంబం పార్టీకి వివిధ సందర్భాల్లో అండగా నిలిచిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన ఈ కుటుంబానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు.సర్వోత్తమ్ రెడ్డి విజయాన్ని లక్ష్యంగా చేసుకొని ఓటరు నమోదు నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశలోనూ



అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో పట్టభద్రుల ఎన్నికల్లో పనిచేయాలని,అభ్యర్థికి మద్దతుగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి,కోరం కనకయ్య తదితరులు ప్రసంగించారు.

# పూల సోయగాలతో గుంజలూరు లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి!

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,సంప్రదాయ పాటలు ఆలపిస్తూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.సంప్రదాయాలను కాపాడుకుంటూ,భావితరాలకు తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పేలా మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరం అనసూయమ్మ, కంచర్ల లక్ష్మమ్మ, దోసపాటి పూలమ్మ, కంచర్ల పారిజాత, దారోజు విజయ, పెద్దపోలు విజయలక్ష్మి,దోసపాటి పావని, కంచర్ల మణెమ్మ , దా రోజు ధనమ్మ, దా రోజు సౌజన్య, కావ్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

మహిళలు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. జానకి, మణెమ్మ, శాంతి, ప్రియాంక, స్నేహలత, స్వాతి, లక్ష్మి, పావని, భాను, విజయలక్ష్మి, ప్రత్యూష, యామిని, లత, సులోచన, స్వరాజ్, నరసమ్మ, సుహాసిని, లక్ష్మిసాహితి, క్షేత్ర, హర్షిని, అనే అక్షర, కీర్తి, తదితరులు పాల్గొన్నారు,



# అమ్మమ్మ జ్ఞాపకార్థం భోజనశాల

## పూర్వ విద్యార్థి ఉదార సాయం

**గరిడేపల్లి,అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేం దుకు పూర్వ విద్యార్థి తీగల నర్సిరెడ్డి ముందుకొచ్చారు.తన అమ్మమ్మ దొంతిరెడ్డి నరసమ్మ జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్మలచెరువులో రూ.3 లక్షల వ్యయంతో పాత భవనా న్ని భోజనశాలగా పునర్నిర్మించా రు.భవనానికి రంగులు వేయడం తోపాటు కిటికీలు,తలుపులు ఏర్పాటు చేసి,విద్యార్థులు సౌక ర్యవం తంగా కూర్చొని భోజనం చేసేందుకు సీటింగ్ వసతిని కల్పించారు. విద్యార్థుల కు బ్యాగులను సైతం పంపిణీ చేశారు.ఈ భోజనశాలను దాత తీగల నర్సిరెడ్డి,దొంతి రెడ్డి పెదరా మిరెడ్డి, రమణరావు ప్రారంభించా రు.విద్యార్థుల సౌకర్యం కోసం దాత ముందు కొచ్చి ఆదర్శంగా నిలిచారని,ఇలాంటి సేవలు మరెందరికో స్ఫూర్తినిస్తాయని సర్పంచ్ బచ్చలకూరి శ్రీను కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడమర్తి వీరబాబు, ఉపాధ్యా యులు,విద్యార్థులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాశం అరుణ ఉప సర్పంచ్ కందుకూరి కృష్ణారెడ్డి తదితరు లు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామపంచాయతీకి ఎల్ఈడీ లైట్లు అందజేత

**వలిగొండ అక్టోబర్ 10(ప్రజాజ్యోతి న్యూస్):**

వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో తల్లి జ్ఞాపకార్థంగా ఎల్ఇడి లైట్లను అందజేయడం జరిగింది. అందులో భాగంగా తమ తల్లిదండ్రులైన పాలేర్ల రాజయ్య కీ శే పాలేర్ల అంజమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు పాలేర్ల వెంకటేష్, పాలేర్ల నరసింహ లు ఏడు ఎల్ఈడి బల్బులను గ్రామపంచాయతీకి విరాళంగా అందజేయడం జరిగింది. అంతేకాకుండా వాటిని అమర్చడానికి సైతం ఖర్చును వారే భరించారు. ఇంతటి మంచి పనిని చేసిన వారికి ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న పాలేర్ల వెంకటేష్, నరసింహలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, సెక్రటరీ సైదులు, వేముల మల్లేష్,జక్క దామోదర్ రెడ్డి, వాకిటి సంజీవరెడ్డి, కనుగొంటి పాండు నక్కలు నరేందర్ రెడ్డి,కటిక శ్రీనివాస్, వడ్డేమాన్ మధు,పర్వతం రాజు, పైల గణపతి రెడ్డి బుగ్గ మల్లయ్య, కళ్లెం జంగారెడ్డి, అలేటి పెద్దులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి.. సిపిఎం

## - సీపీఎం జాతీయ నాయకుల అరెస్టుకు నిరసనగా వలిగొండలో ఆందోళన

**వలిగొండ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి న్యూస్):**



సీపీఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీతో పాటు జాతీయ నాయకత్వాన్ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఓట్ల తొలగింపుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఆందోళనకారులపై నిర్బంధం ప్రయోగించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్‌ను రాజ్యాంగబద్ధంగా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రం, కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రభ డివిజన్ రిపోర్టర్ గుండెపూరి వెంకన్నకు మాతృవియోగం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సంతాపం.

**త్రిపురారం అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలో అంజనపల్లి గ్రామానికి చెందిన మిర్యాలగూడ డివిజన్ ఆంధ్రప్రభ రిపోర్టర్ గుండెపూరి వెంకన్న తల్లి గారైన గుండెపూరి రాములమ్మ గారు అనారోగ్యంతో కన్నుమూశారు. రాములమ్మ మృతి పట్ల పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలతో కలసి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి మరియు మాజీ యం.పి.పి గౌ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి గార్లు భౌతికాయాన్ని సందర్శించి పూలమాల మాల వేసి ఘన నివాళులు ఘటించి మాతృమూర్తిని కోల్పోయిన గుండెపూరి వెంకన్నకు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనపల్లి గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు గారు మాజీ సర్పంచ్ అవురేండ్ల వీరయ్య గారు గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లపు ఎల్లయ్య గారు అరూరు సైదులు మండల యువ నాయకులు మజ్జిగపు శ్రీనివాస్ రెడ్డి, పడిశాల శేఖర్ అనుముల మట్టయ్య,గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు మడుపు బంగారు ,గ్రామ పార్టీ సోషల్ మీడియా మడుపు మహేష్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతన దుర్గామాత విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదు

## - గతేడాది విగ్రహాలు ఏర్పాటు చేసిన వారికే అవకాశం: ఎస్సై పి. బాబు

**నల్లగొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**




శాలిగౌరారం: మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు అనుమతి లేదని శాలిగౌరారం ఎస్సై పి. బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.గత సంవత్సరం దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసిన వారు మాత్రమే ఈ ఏడాది కూడా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని, రిజిస్ట్రేషన్ వివరాలను పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు.దుర్గామాత విగ్రహాల వద్ద ఇద్దరు సభ్యులు నిరంతరం ఉండి పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. విగ్రహాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై పి. బాబు సూచించారు.



# క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తాయి. వద్త్యా రమేష్

**దేవరకొండ, అక్టోబర్10, (ప్రజా జ్యోతి) :** యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వద్త్యా రమేష్ అన్నారు. పీ ఏ పల్లి మండలం అంగడిపేట స్టేజ్ వద్ద అంగడిపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగడిపేట



# అంగడి పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ, పట్టుదల, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అంగడి పేట యూత్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేయగా, స్థానిక యువత, క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ పోటీల ద్వారా యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభించనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామావత్ చిరంజీవి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పెద్దిశెట్టి సత్యం, రామకృష్ణ, అమృ నాయక్, పాండు నాయక్, రజినీకాంత్, జాగ్రూ బావోజీ, విజయ్ నాయక్, ఘనపురం శంకర్, వెంకటయ్య, బాలు, కొండపల్లి శ్రీను, కొండలు, మురళి, జవహర్ లాల్ నాయక్, చింటూ నాయక్, కోటేష్ తదితరులు, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారికి తొలి చీర సమర్పణ

## - భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

## - అమ్మవారికి గుడికి ఊరేగింపుగా చేనేత పట్టుచీర

**చిట్యాల అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)**



చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి స్థానిక భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తులు శనివారం చేనేత పట్టుచీరను సమర్పించారు. ఈ నెల 11 నుండి జరుగుచున్న దేవి దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలి రోజు పసుపు, ఎరుపు రంగులో ఉన్న చేనేత పట్టుచీరతో అమ్మవారిని అలంకరించనున్నారు. ముందుగా పట్టణంలోని హనుమాన్ ఆలయంలో చీరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేనేత పట్టుచీర దాత చేపూరి శ్రీనివాస్ శోభ దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. అక్కడి నుండి వాహనంపై ఉంచిన వ్రతం పీటపై అమ్మవారి చిత్రపటాన్ని, చీరను కోలాటం ప్రదర్శనలతో ఊరేగింపు జరిపారు. ఉత్సాహంగా భక్తి పాటలు పాడుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. చీర దాత చేపూరి శ్రీనివాస్, సంక్షేమ సంఘం ఛైర్మెన్ జెల్లా మనోహర్ చీరను అమ్మవారి గుడి ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కు అందించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు ను భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిల్ల సుధాకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, శివాలయ కమిటీ ఛైర్మెన్ రంగా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ కమిటీ డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మరి దేవి రవి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంజి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ మిర్యాల ప్రకాశ్, పద్మశాలి కుల పెద్దలు... జెల్లా సత్తయ్య, వలకీర్తి రమేష్, గంజి కృష్ణయ్య, గంజి గోవర్ధన్, గంజి యాదగిరి, తడక మురళి, గంజి కనకయ్య, గంజి అంజయ్య, గంజి కృష్ణయ్య, కోట రాంబాబు, కస్తూరి కృష్ణమోహన్, రాపోలు లక్ష్మయ్య, చెరుపల్లి గోవర్ధన్, గంజి యాదగిరి, మిర్యాల రామాంజనేయులు, పిల్లలమర్రి కృష్ణ, గంజి తులసి, గుజ్జరి యాదగిరి, సంగిశెట్టి నరసింహ, వనం దశరథ, గంజి శ్రీనివాస్, గుజ్జరి వెంకన్న, గండూరి శ్రీనివాస్, తాటి సాయి వర్ధన్, తడక సాయి, మిర్యాల గణేష్, గంజి యాదగిరి, మిర్యాల గోవర్ధన్, రచ్చ దామోదర్, సూరేపల్లి సత్యనారాయణ, గుర్రం బిక్షపతి, సంగిశెట్టి మనోహర్, మిర్యాల యాదగిరి, పద్మశాలి మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, అమ్మవారి గుడి ఛైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కోలాటం ఆటలో పాలుపంచుకొని అందరికీ ఉత్సాహాన్ని ఇచ్చారు. మొత్తానికి ఈ కార్యక్రమంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# పూల సోయగాల నడుమ.. సంస్కృతి సంప్రదాయాల వైభవం!

## - తెలంగాణ ఆడపడుచుల ఆటపాటలతో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

**తుంగతుర్తి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో శనివారం తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతులు ఒక్కచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ పండుగ సంబరాల్లో





మునిగిపోయారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రకరకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, వాటి చుట్టూ వలయాకారంగా చేరి మహిళలు చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలిచింది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేయడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తోందని మహిళలు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి పండుగలో పాల్గొనడంతో పల్లెల్లో పండుగ శోభ సంతరించుకుంది. పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధిస్తూ.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుతూ సాగిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఆడపడుచుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి.

# మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## కార్యకర్త కుమార్తె ఎంబీబీఎస్ చదువుకు రూ.1.20 లక్షల ఫీజు అందజేత

**నల్లగొండ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

చిట్యాల: అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మానవత్వాన్ని చాటుకున్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త బూడిద శేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, శేఖర్ కుమార్తె సాద్విక ఎంబీబీఎస్ చదువు ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సాద్విక మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ ఫీజు రూ.1,20,000ను ఈరోజు ఆమెకు అందజేశారు. మిగిలిన నాలుగు సంవత్సరాల చదువు ఫీజులను కూడా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, తన కుమార్తె విన్నుత్న కూడా ఎంబీబీఎస్ చదువుతోందని తెలిపారు. చదువులో ఏవైనా సందేహాలు ఉన్నా, ఇతర సహాయం అవసరమైనా తన కుమార్తెను సంప్రదించాలని సాద్వికకు సూచించారు. అనంతరం తన కుమార్తె విన్నుత్నను సాద్వికకు పరిచయం చేశారు. సాద్విక బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, కుమార్తె వైద్య విద్యకు అయ్యే ఖర్చును భరించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం తీరుపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.



# ఎంబావి గ్రామంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**భువనగిరి,రూరల్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా,భువనగిరి మండలం,నాగిరెడ్డిపల్లి గ్రామ, పరిధిలోని ఏంబావి కి చెందిన షేక్ జమాల్ తండ్రి ఇమామ్, వయస్సు: 32 సం. లు,వృత్తి: వ్యవసాయం తన వ్యవసాయ భూమిలో నీరు పెట్టేందుకు ఉదయం సుమారు 07:00 గంటలకు పొలానికి వెళ్లాడు. ఈ క్రమంలో సాగునీటి ఇనుప పైపులను ఎత్తి మరోచోటికి మారుస్తుండగా,పైపులకు విద్యుత్ ప్రవహించటంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు మృతుడిని భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలిం చగా వైద్యులు మధ్యాహ్నం 13:41 గంటలకు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య షేక్ నిష్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# జర్నలిస్ట్ ' ప్రభ ' వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**

సీనియర్ జర్నలిస్ట్, ప్రభ వెంకన్న గా పేరుగాంచిన గుండె పూరి వెంకన్న ను శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ లు పరామర్శించారు. శు క్రవారం రాత్రి వెంకన్న మాతృమూర్తి రాములమ్మ వృద్ధాప్యం, అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, డివిజన్ జర్నలిస్టులు వెంకన్న స్వగ్రామమైన త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చేరుకొని, రాములమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాతృవియోగంలో ఉన్న వెంకన్నను ఓదార్చారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, చిలుకూరి బాలకృష్ణ, కోడిరెక్క ఇంద్ర కుమార్, తలకొప్పుల సైదులు తదితరులు ఉన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

**నల్లగొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శాలిగౌరారం : రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల కబడ్డీ జట్టుకు వల్లాల మోడల్ స్కూల్కు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎస్కే నస్రీన్ ఎంపికైంది. అక్టోబర్ 9న హాలియాలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ అసోసియేషన్ పోటీల్లో నస్రీన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో నస్రీన్ పాల్గొననుంది. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని నస్రీన్తో పాటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బొడ్డ మల్లేష్ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. నస్రీన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# శ్రీభాష్యం వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని శ్రీభాష్యం వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లెనిన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీభాష్యం వొకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ సంబరాలని అన్నారు. బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరబాబు, మాన్ సింగ్, రాకేష్, డిఎన్ఆర్, లక్ష్మణ్, సతీష్, ఉదయ్, జగన్, కావేరి, జ్యోత్స్న, సునీత, జ్యోతి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలు





**హాలియా,అక్టోబర్10(ప్రజా జ్యోతి)**

మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు హాలియా పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన హాలియా పట్టణంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తన బాధ్యతను చాటుకున్నారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. హాలియా ప్రధాన సెంటర్ లో అభిమానులు ఆయనను గజమాలతో సత్కరించారు. అనంతరం కారు పైకి ఎక్కి ర్యాలీ నిర్వహించి, కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బాణాసంచా కాల్చుతూ, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వేడుకల్లో ఉత్సాహం నింపారు. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు స్వీకరించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో అనేకమంది యువకులు పాల్గొని తమ రక్తదానం ద్వారా మానవ త్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ, ప్రజలు, కార్యకర్తలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరాకుల వెంకటేశ్వర్లు, కర్ణ నర్సిరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, చిట్టి ప్రోలు శ్రీనివాస్, కౌన్సిలర్ కడ మంచి ప్రమీల శ్రీను సురభి రాంబాబు, చేగొండి కృష్ణ యాదవ్, సైదాచారి, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):**



భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఎన్.సోమయ్య, పుప్పాల వీరన్న, రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలను పునర్ సమీక్షించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ స్వాతంత్రతను కాపాడాలని పేర్కొన్నారు. అవకతవకలతో కూడిన సర్ ప్రక్రియను రద్దు చేయాలని, ఇప్పటి వరకు తొలగించిన ఓట్లపై సమగ్ర, స్వతంత్ర విచారణ జరపాలని కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం 2023 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు జన్మ హక్కు లాంటిదని, దానిని ఉల్లంఘించే హక్కు లేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఓటు హక్కు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును నిబంధనల ప్రకారం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ అనిల్ కుమార్, మహేందర్, షేక్ ఉమర్, జి.వెంకటయ్య, బి దేవేందర్, బి.ఆడం, సాహెబలి, ఎన్.నాగేశ్వరరావు, పరమేష్ , సిహెచ్.రమేష్ , ఆనంద భాస్కర్, ధరావత్ లాలు, సిద్దిక్ భాష, ఆర్.శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి, బి.ఆనంద్, ఆర్.సుధాకర్ , జె.లింగస్వామి, ఎ.రామకృష్ణ, ఎం.యాదయ్య, పి.నరసింహ చారి, ఏలే సీనయ్య , ఎస్.విజయ్, డి.బాలాజీ, వెంకటేశ్వర్లు , ఎన్.సైదా, డి.వెంకన్న, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయలో బతుకమ్మ సంబరాలు

**చింతలపాలెం, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :**



చింతలపాలెం మండల కేంద్రంలోని ఉషోదయ స్కూల్లో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు సందడి చేయడంతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ఐకమత్యం, సాంస్కృతిక విలువలను ప్రోత్సహించేందుకు ఈ వేడుకలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింత్రియాల ఏడుకొండలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

కోండమల్లేపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):



దసరా నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, శాంతి యుతంగా నిర్వహించు కోవాలని సీఐ నవీన్‌కుమార్, ఎస్సై అజ్మీర రమేష్‌లు ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులకు సూచించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవీమాత ఆలయంలో నిర్వ హిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సంఘం ప్రతినిధులు శనివారం పోలీసు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఊరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్డి సుధాకర్, వీరమళ్ల వెంకటయ్య, మిర్యాల శ్రీనివాస్, జూలూరు శంకర్, దుండిగళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కబడ్డీ పోటీలకు బయలుదేరిన క్రీడాకారులు

ఆలేరు అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో 10,11,12, తేదీలలో జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ జూనియర్ బాలికల క్రీడా పోటీలకు క్రీడాకారులు శనివారం బయలుదేరారు. జట్టు క్రీడాకారులకు కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి గంధ మల్ల కుమార్ అమ్మ జ్ఞాపకార్ధంగా క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ యాట శివకుమార్ హాజరై మాట్లాడుతూ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భవిష్యత్తు ఎంతో ఉంటుందని తెలిపారు. అనంతరం అరటి పండ్లు పంపిణీ చేశారు. ఎస్బిఐ ఆలేరు మేనేజర్ శ్రీనివాస్ నాయక్ హాజరై మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదువుతోపాటు క్రీడల్లో రాణించిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని క్రీడాకారులకు వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, సురేందర్ నరేష్ లింగస్వామి చంద్రకుమార్ సంపత్ కుమార్ రాహుల్ తేజ అక్షయ్పాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిల్క్ నగర్‌లో నీటి సమస్యకు పరిష్కారం

## - వృథాగా ఉన్న బోరుకు మోటారు బిగించి నీటి సౌకర్యం కల్పించాం

## - ఆలేరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్

ఆలేరు అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఏడవ వార్డు సిల్క్ నగర్‌లో నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారం కల్పించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ తెలిపారు. చాలా రోజులుగా నిరుపయోగంగా ఉన్న బోరుకు మోటారు బిగించి స్థానిక ప్రజలకు నీటి సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బోరుకు మోటారు బిగించి నీటి సమస్యను పరిష్కరించడంతో సంతోషం వ్యక్తం చేసిన సిల్క్ నగర్ వార్డు ప్రజలు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగోటి వెంకటేష్, బిరు వెంకటేష్, గొట్టిపాముల నర్సింలు, కృష్ణ, చిట్టి, మిల్ల కృష్ణ, భేదిచెందు, చింతకింది సిద్దులు, చింతకింది సత్యనారాయణ, చింతకింది బేతి ఆంజనేయులు, గారిపెల్లి యాదగిరి, రంగ, యాదగిరి, చింతకింది గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపకలో అల్పాహార వితరణ

ఆలేరు అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో శనివారం అమావాస్య పురస్కరించుకొని సోమేశ్వరాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల శ్రీనివాస్ గుప్తా ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సరబ్ సంతోష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గుప్తా, సభ్యులు పడకంటి సందీప్, బచ్చు మణికంఠ, గార్లపాటి శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరులో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

## - ఆటపాటలతో సందడి చేసిన మహిళలు

## - బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ బిజన బాలమణి

ఆలేరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఘనంగా నిర్వహించారు. మహిళలు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఆలేరులోని పెద్దవాగు వద్ద బతుకమ్మ ఉత్సవాలను మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ప్రారంభించారు. ఆమె తోటి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పలువురు పేర్కొన్నారు.



# చరిత్రలో నియంతలకు పట్టిన గతే మోడీ అమిత్ షాలకు పడుతుంది

## - ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు
## - దూపటి వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి

**ఆలేరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీని జంతర్ మంతర్ వద్ద అక్రమంగా నిర్బంధించి ఇనుప ఉచల్లో బంధించడాన్ని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఆర్ఎస్ఎస్ బిజెపి నిరంకుశ పాలకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ లు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మద్దతును కోల్పోయి రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన ఓటు హక్కును ఎస్ ఐ ఆర్ పేరుతో తొలగించే నిరంకుశ విధానాలకు స్వస్తిపలక పోతే చరిత్రలో హిట్లర్ ముసోలిని లకు పట్టిన గతే వీరికి పడుతుందని ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించి ప్రపంచంలోనే ప్రజాస్వామ్యం వ్యవస్థలో తమ నిరంకుశ విధానాలను చాటుకున్నారని ప్రజలను నేరుగా ఓటు అడిగి వాళ్లను మెప్పించి ఓట్లు వేయించుకోవాలని ప్రజాస్వామ్య నియంతలు ప్రజల ఓట్లను తొలగించి ప్రజాస్వామ్యం మీద దాడిని కొనసాగిస్తున్నారని సిపిఎం తో పాటుగా దేశంలోని ప్రజాతంత్ర శక్తులు ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు పరిరక్షణ కోసం సిజేపి ఆధ్వర్యంలో యువత నిరంకుశ మతోన్మాదులకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటం కు నరేంద్ర మోడీ తలవంచగా తప్పదని ఇప్పటికైనా చేసిన తప్పును గుర్తించి సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే ఆ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నిరంతరం పేద ప్రజల పక్షాన ప్రజాస్వామ్యకు హక్కుల కోసం పోరాటం నిర్వహించే సిపిఎం జాతీయ కార్యదర్శి ఎం ఏ బేబీని ఇతర సిపిఎం జాతీయ నాయకత్వాన్ని ఇనుప ఊచల మధ్య బంధించారనివీరేమైనా దేశద్రోహులా



లక్షల కోట్లు దిగమింగినకార్పొరేట్ దొంగల కు ఊడిగం చేసే నరేంద్ర మోడీదేశ ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటం సాగించే వారిని ఊచలు బిగిస్తే ఉద్యమం ఆగదు అనిసంకెళ్లు వేస్తే సంకల్పం ఆగదు అని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్ వడ్డెమాను బాలరాజు, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ,గనగాని మల్లేష్ ,ఎండి మతిన్ ,ఎండి ఖలీల్ ,వడ్డెమాను విప్లవ్ ,గ్యారా భాస్కర్ ,మోరిగాడి లక్ష్మణ్ ,గనగాని రాజు, చింతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

---

## హరిద్రాదేవిగా అమ్మవారి దర్శనం..

### - ఆలయంలో ప్రత్యేక పూజలు
### - శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

**హుజూర్ నగర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

స్థానిక కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకాలు, లలితా సహస్రనామ పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగ భట్టాచార్యులు అమ్మవారిని పసుపుతో హరిద్రాదేవిగా అలంకరించారు.సనాతన ధర్మంలో పసుపుకు అత్యంత పవిత్రమైన స్థానం ఉందని, అమ్మవారిని హరిద్రా స్వరూపంలో ఆరాధించడం వల్ల దరిద్రం తొలగి లక్ష్మీ కటాక్షం, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అర్చక స్వామి మోహనవంశీ తెలిపారు. సాయంత్రం శ్రీ అన్నమయ్య భజన బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం కనకదుర్గ సేవా సమాజం విస్తృత ఏర్పాట్లు చేసింది. కార్యక్రమంలో బాచిమంచి వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ కోసం రోడ్డెక్కిన అన్నదాతలు!
## విద్యుత్ కోతలపై రైతుల మెరుపు ధర్నా

### పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా?
### నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్.

**నడిగూడెం, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:**

వ్యవసాయ విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై మెరుపు ధర్నాకు దిగారు. దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందని వాపోయారు. రైతులకు సరిపడా విద్యుత్ అందించలేని ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రైతుల ఆందోళన




వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. విద్యుత్ అంతరాయాల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని తెలిపారు. వ్యవసాయానికి కనీసం ఏడు గంటల పాటు కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు నీరందక విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై తేజస్విని హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని విద్యుత్ శాఖ ఏఈ వెంకట గణేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఏఈ.. ట్రాన్స్‌ఫార్మర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరించారు. మంగళవారం నాటికి సమస్యలను పరిష్కరించి రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సై చర్చలు, ఏఈ హామీతో రైతులు ధర్నాను విరమించారు.



# ఎండుతున్న పంటలు.. పట్టించుకోని పాలకులు!

**- కరువు కోరల్లో సూర్యాపేట జిల్లా**

**- రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా?**

**- తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి: సీపీఎం నేత కేసగాని భద్రయ్య**

**నడిగూడెం, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**

సూర్యాపేట జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వరి పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీపీఎం మండల కమిటీ సభ్యులు కేసగాని భద్రయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సూర్యాపేటను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలని, రైతులను ఆదుకునేందుకు కరువు సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు ఎంతో ఆశతో సాగు చేసిన వరి పంటలకు కీలక సమయంలో సాగునీరు, విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికందే దశలో విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ కోసం రైతులు పొలాల వద్ద రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రోజుకు కేవలం ఆరు గంటల వరకే విద్యుత్ సరఫరా అవుతున్న పరిస్థితుల్లో వ్యవసాయం ఎలా సాగించాలని ఆయన ప్రశ్నించారు.వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు. మాటలకు, చేతలకు పొంతన లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే విద్యుత్ కోతలను నివారించి, పంటలకు అవసరమైన నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కరువు ప్రభావంతో ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని, పని దినాలను పెంచాలని భద్రయ్య డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, పశువులకు మేత కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సాగునీటి సమస్యలను పరిష్కరించి, ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, రైతులకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు చేపట్టాలని కేసగాని భద్రయ్య డిమాండ్ చేశారు.

# పటిష్ఠ దర్యాప్తుతోనే బాధితులకు సత్వర న్యాయం

## కేసుల పరిష్కారానికి పక్కా ప్రణాళిక..గడువులోగా చార్జిషీట్లు దాఖలు చేయాలి

## - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):**

కేసుల దర్యాప్తులో పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు సాగుతూ, చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు, కేసులను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి శనివారం వీడియో సమావేశం ద్వారా పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎస్పీ మాట్లాడారు. కేసుల నమోదు నుంచి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు దాఖలు చేసే వరకు ప్రతి దశలోనూ అధికారులు, సిబ్బంది నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. కేసుల స్వభావం, తీవ్రతను బట్టి దర్యాప్తు చేపట్టి, వర్తించే చట్టపరమైన కాలపరిమితులకు అనుగుణంగా 60, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి అభియోగపత్రాలు దాఖలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన**

నేర పరిశోధనలో డిజిటల్ సాక్ష్యాలను సమర్థవంతంగా సేకరించి, భద్రపరిచి, చట్టబద్ధంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. సాక్ష్య పోర్టల్‌ను సమర్థంగా ఉపయోగించుకోవాలని, నేరాల దర్యాప్తులో అవసరమైన సమాచారాన్ని చట్ట నిబంధనలకు అనుగుణంగా పొందేందుకు నాట్‌గ్రిడ్ వంటి సాంకేతిక వ్యవస్థలను వినియోగించుకోవాలని తెలిపారు.బాధితుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా,నిబంధనల ప్రకారం ఇంటి వద్ద నుంచే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో పాటు అవసరమైన సందర్భాల్లో జీరో ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేయాలన్నారు.పెండింగ్ కేసులను నిరంతరం



సమీక్షిస్తూ, దర్యాప్తులో జాప్యం జరగకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో అభియోగపత్రాలను సకాలంలో దాఖలు చేయడంతో పాటు, న్యాయస్థానాలకు కేసు ఫైళ్లను నిర్ణీత సమయంలో పంపించాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ పురోగతిని పర్యవేక్షిస్తూ సాక్షుల హాజరు, సంబంధిత రికార్డుల సమర్పణ, దర్యాప్తు అధికారుల సమన్వయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

**నేరస్తులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు**

నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, కేసుల్లో శిక్షల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు.ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఈ-చలానాల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై, మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది కేసుల నమోదు, సాక్ష్యాల



సేకరణ, దర్యాప్తు, అభియోగపత్రాల దాఖలు వంటి ప్రతి అంశంలోనూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవడం, చట్టపరమైన నిబంధనలను పాటించడం, న్యాయస్థానాల విధులను సక్రమంగా నిర్వహించడం ద్వారా కేసుల పరిష్కారంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ వీడియో సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మగ్దుమ్ అలీ, సమాచార సాంకేతిక విభాగం ఎస్ఐ సాయిరామ్, డీసీఆర్‌బీ ఎస్ఐ ఝాన్సీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మహేందర్‌నాథ్, ఐలయ్య, గోపీకృష్ణ, కోర్టు విధుల సిబ్బంది, పోలీస్ స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీక బతుకమ్మ

## - మహిళలతో కలిసి ఎంగిలిపువ్వు బతుకమ్మను పేర్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది తన నివాసంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా బతుకమ్మ

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగగా ప్రసిద్ధి చెందింది. పూలను పూజిస్తూ ప్రకృతితో మమేకమై మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ వేడుకలు తెలంగాణ ప్రజల జీవన విధానంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఏటా ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ సంబరాలు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు నిర్వహించడం, మహిళలంతా ఒకచోట చేరి వలయాకారంలో తిరుగుతూ జానపద గీతాలు ఆలపించడం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు కుటుంబ, సామాజిక బంధాలను బలోపేతం చేస్తుంది. ప్రకృతి ప్రసాదించిన పూలతో



అమ్మవారిని పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెబుతుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటి విశిష్టతను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయి.

### ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు సంప్రదాయాలను కొనసాగిస్తూ బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు.



# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామ శివారులో శనివారం అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్టు రూరల్ ఎస్సై ఎం.లక్ష్మయ్య తెలిపారు. ఉదయం సమయంలో తమ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా కామేపల్లి గూడేనికి చెందిన శ్రీరాముల లింగయ్య, తడకమళ్ళకు చెందిన దేవయ్య లు తమ ట్రాక్టర్లలో ఇసుకలోడు చేసుకుని మిర్యాలగూడ వైపు వస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని అనుమతి పత్రాలు అడగడంతో ఎలాంటి అనుమతి పత్రాలు లేవని వెల్లడించారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక దందాకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# క్రీడా పోటీల విజయానికి అందరూ సహకరించాలి

## - ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ లీగ్ కరపత్రాలు ఆవిష్కరించిన సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, అక్టోబర్ 10, ప్రజాజ్యోతి:** జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, క్రీడలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. దసరా పండుగను పురస్కరించుకుని నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు ఏఎన్ఆర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్న ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ లీగ్2026 జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను శనివారం ఉపసర్పంచ్ నాగరాజుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నలమాద



ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బాణాల సతీష్ కుమార్, గంటేపంగు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతన్న

## - శివగంగ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యపై రైతుల ఆందోళన..

## - అధికారుల హామీతో విరమణ

**చింతలపాలెం, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :**



లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతులు శనివారం చింతలపాలెం మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులో లేకపోవడంతో సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వ్యవసాయానికి కీలకమైన సమయంలో నీరు అందక పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతోనే సమస్య పరిష్కారం కావడం లేదని ఆరోపిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు దిగారు. రిపేర్‌కు వెళ్లిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తిరిగి తీసుకువస్తున్నప్పటికీ, అదనంగా మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎప్పటిలోగా అందుబాటులోకి తీసుకువస్తారో అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్సై పరమేష్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ తో కలిసి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆదివారం ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి వస్తుందని, సోమవారం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనిచేస్తుందని అధికారులు తెలిపినట్లు రైతులకు వివరించారు. అదేవిధంగా సోమవారం ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి, సమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇప్పిస్తానని ఎస్సై భరోసా ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

# తడకమళ్ల ఆంజనేయులు అమృతమ్మ జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కట్ పల్లి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):,**

నార్కట్ పల్లి, మండల కేంద్రానికి చెందిన తడకమళ్ల ఆంజనేయులు అమృతమ్మ, తెలుకుట్ల రవికుమార్,సోమాశెట్టి సంబశివరావ్ జ్ఞాపకార్థంగా తడకమళ్ల నరేష్ వారి కుటుంబ సభ్యులు కలిసి, బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 658 రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తడకమళ్ల నరేష్ మాట్లాడుతూ.... మా ఇంటి పెద్దలు మా అమ్మ నాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని ఇంత పెద్దగా తీర్చి దిద్దరు, వారి ఆత్మ చల్లగా ఉండాలి అని,పితృదేవతలు, వారి దీవెనలు మా ముందు తరాలకు కావాలి కాబట్టి పితృ పక్షాల మాసం మహాలయ అమావాస్య సందర్భంగా అన్నదానం చేపిస్తే కుటుంబనికి మంచిది అని నమ్మకం.వారు మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు, మేం ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పారు, ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ప్రవీణ్ పసునూరి దయాకర్, వార్త విలేకరి బండారు రాంబాబు, గుంటూరి ఈశ్వర్ రావు, విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.




# కేసుల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలి..!

## - పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి - డీఎస్పీ జి.రవి

## - రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ





**మిర్యాలగూడ, అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**

కేసుల పరిష్కారంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కారం చేయాలని మిర్యాలగూడ డి.ఎస్.పి. జి.రవి అన్నారు. శనివారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది వివరాలు పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ స్టేషన్లో సమస్యలను కూలంకషంగా పరిశీలించారు. సిబ్బంది కేసుల పరిష్కారంతో పాటు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని, వారి కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్ లో పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలను పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ పి. నాగ దుర్గాప్రసాద్,ఎస్ ఐ ఎం. లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**వలిగొండ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి న్యూస్):**

తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను శనివారం రాత్రి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తంగేడు, గునుగు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ ఆటపాటలతో సందడి చేశారు. చివరగా బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జనం చేశారు.





# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ: సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య; దాయం ఝాన్సీ రాజిరెడ్డి

## - గ్రామంలో బతుకమ్మ విగ్రహాల ఆవిష్కరణ

**తుంగతుర్తి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**



తెలంగాణలో పకృతిని ఆరాధించే సంస్కృతి ఒక్క తెలంగాణలోనే ఉందని గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ఆర్థిక సహకారంతో తన తండ్రి మాజీ సర్పంచ్ దాయం విక్రమ్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాలను శనివారం ఎంగిలిపూల బతుకమ్మ రోజు గ్రామ సర్పంచ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుతుందని అన్నారు.బతుకమ్మ పండుగను గ్రామంలోని ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని, పండుగ ద్వారా గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఆలేరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల పూలు తెచ్చి బతుకమ్మ పేర్చి ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌసల్య, ఉపాధ్యాయురాలు అనూష, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ,జ్యోతిరావు పూలే విగ్రహాల స్థాపన కోసం భూమి పూజ గ్రామ సర్పంచ్ జెట్టా లతా మహేశ్వర్

**ఆలేరు అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కదిరేనిగూడెం గ్రామంలో గ్రామ పరిధిలోని కమ్యూనిటీ హాల్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాల స్థాపనకు గ్రామ సర్పంచ్ జెటా లతా మహేశ్వర్ , శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల పాండు, వార్డు సభ్యులు నరేష్, లావణ్య , నరసింహ, గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ - పూల పండుగతో పులకిస్తున్న గ్రామాలు



**గుండాల ,అక్టోబర్10(ప్రజా జ్యోతి) :**

బతుకమ్మ పండుగ వేడుకలతో గుండాల మండలంలోని అన్ని గ్రామాలతో పాటు, మండల కేంద్రంలోని పలు వీధులు సందడిగా మారాయి. గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలుఅంబరాన్నంటాయి. తొలిరోజు అయిన ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగాఆడపడుచులు ఇంటి ముందు ముగ్గులు, గుమ్మాలకు మామిడి తోరణాలుకట్టి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు.తంగేడు, గునుగు, బంతి, చేమంతి పూలతో మన ప్రకృతి సంస్కృతిని చాటుతూ, పూలనే దేవతగా కొలుస్తూ మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.సాయంత్రం కాగానే వాడల్లోని బతుకమ్మల చుట్టూ చేరి, వలయంగా నిలబడి ఆటపాటలతో అలరించారు. చిన్నారు నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# రామన్నపేట పోలీస్ స్టేషన్లో ఘనంగా బతుకమ్మ పండుగ

**రామన్నపేట అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

రామన్నపేట స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ ఎం రవి ఎస్సై జి సతీష్ , పోలీస్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.





# కదిరేణి గూడెంలో బహుజన బతుకమ్మ

**ఆలేరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కదిరేనిగూడెం లో ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా బహుజన బతుకమ్మ పేరుమీద శనివారం గ్రామ సర్పంచ్ జెట్టా లతా మహేశ్వర్ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళ సర్పంచిగా ఉండడంతో మహిళల పట్ల అభిమానంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే బతుకమ్మలకు మొదటి బహుమతిగా 1500 , రెండవ బహుమతిగా 1000 రూపాయలు, మూడవ బహుమతిగా 500 రూపాయలు ఇవ్వడానికి కృషి చేస్తున్నామన్నారు. కావున అధిక సంఖ్యలో పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మను విజయవంతం చేయాలని కోరారు.





# కొత్తగూడెంలో ఇసుక ట్రాక్టర్లపై వసూళ్ల ఆరోపణలు!



**ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 వేల డిమాండ్?**

**అక్రమ ఇసుక తనిఖీల పేరుతో బెదిరింపులు..**

**విచారణ జరపాలని ప్రజల డిమాండ్**

అనంతగిరి, అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల నుంచి కొందరు కానిస్టేబుళ్లు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అక్రమ ఇసుక రవాణా తనిఖీల పేరుతో కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్లను అడ్డగించి, ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 2 వేల చొప్పున డిమాండ్ చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.డబ్బులు ఇవ్వకపోతే వాహనాలను సీజ్ చేస్తామంటూ బెదిరిస్తున్నారని బాధిత వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన సిబ్బంది, జరిమానాల విధానాన్ని పక్కనపెట్టి వ్యక్తిగతంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పై అధికారుల ఆదేశాలంటూ హడావుడి చేస్తూ, కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఈ వ్యవహారం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది.జిల్లా ఎస్పీ స్పందించాలిప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు శాఖలో ఇలాంటి ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరుగుతున్నాయా? ఈ వ్యవహారం వెనుక ఎవరైనా ఉన్నతాధికారుల పేరును దుర్వినియోగం చేస్తున్నారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.జిల్లా ఎస్పీ ఈ ఆరోపణలపై ప్రత్యేక దృష్టి సారించి, వాస్తవాలను నిగ్గుతేల్చి బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

నడిగూడెం, అక్టోబర్ 10,ప్రజా జ్యోతి:



నడిగూడెం మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. తీరొక్క రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలోనూ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పూల సౌందర్యం, మహిళల కోలాహలం మధ్య బతుకమ్మ సంబరాలు వైభవంగా సాగాయి. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

## శాలిగౌరారం మండలంలో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు

నల్లగొండ అక్టోబర్ 10( ప్రజా జ్యోతి ప్రతినిధి)



శాలిగౌరారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పువ్వులను సేకరించి అందంగాబతుకమ్మలను పేర్చిన మహిళలు నూతన వస్త్రాలు ధరించారు. దేవా లయాల, వివిధ కూడల్ల వద్ద బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ గౌరమ్మ దేవుతలకు పూజలు చేశారు.శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎస్ ఎల్ ఎన్ స్వామి వస్త్రాలయం వారు అందమైన బతుకమ్మలు పెట్టిన వారికి చీరలు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల ఆంజనేయులు, సర్పంచ్ శేఖర్ బాబు, జోన్ ఛైర్మెన్ డెంకల సత్యనారాయణ, డీసి మెంబర్ బుడిగె శ్రీనివాసులు,చామల మహేందర్ రెడ్డి, చామల జైపాల్ రెడ్డి, కప్పల శ్రీకాంత్,దునక వెంకన్న,వడ్లకొండ బిక్షం,మురారిశెట్టి కరుణాకర్, బట్ట సైదులు, చిర్రబోయిన శ్రీనివాస్, రాపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూల సోయగాలతో “పోచంపల్లి పల్లెల్లో బతుకమ్మ సందడి”





### తెలంగాణ ఆడపడుచుల ఆనందోత్సాహం..

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):




మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి సంప్రదాయ పాటలు ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు నిలిచాయి. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను ఉపయోగించి బతుకమ్మలను అలంకరించడం ఈ పండుగ ప్రత్యేకతగా నిలుస్తోంది.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో అంతర్భాగమని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సంబరాలు చాటిచెప్పాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలకు ప్రాధాన్యతనిస్తూ మహిళలు జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తోంది. మండలవ్యాప్తంగా జరిగిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

# అమరుల స్ఫూర్తితో హక్కుల రక్షణకై కృషి చేయాలి...!

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి

**మిర్యాలగూడ,అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):**

పేద ప్రజల హక్కుల రక్షణకై,సిపిఎం నిర్మాణం కోసం అమరవీరుల ఆశయాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం నాయకుడు గొర్ల ఇంద్రారెడ్డి 5వ, వర్ధంతి సభ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామం లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి స్థూపం వద్ద జూలకంటి రంగారెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంద్రారెడ్డి జీవితాంతం పేద ప్రజల, రైతాంగ, వ్యవసాయ కార్మికుల కోసం, భూమి కోసం, రైతు హక్కులు రక్షించబడాలంటే ఎర్రజెండా ఒక్కటే మార్గమని నమ్మి జెండా నీడ కింద పోరాడాడని కొనియాడారు. రైతు సంఘం నిర్మాణంలో, పార్టీ నిర్మాణంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయన నిబద్ధత, నిరాడంబరత, క్రమశిక్షణ నేటి తరానికి ఆదర్శమన్నారు.కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్నకార్పొరేట్ అనుకూల విధానాల వల్ల రైతాంగం తీవ్ర సంక్షోభంలోఉందన్నారు. పాలకులు రోజురోజుకు రైతు వ్యతిరేక విధానాలను అవలంబి స్తూ వ్యవసాయం నుండి దూరం



చేసేందుకుప్రయత్నిస్తుందని ఇది దేశానికి ముప్పన్నారు. గొర్ల ఇంద్రారెడ్డి చూపిన పోరాట స్ఫూర్తితో రైతు సంఘాన్ని, సిపిఎంని గ్రామ గ్రామాన బలోపేతంచేయాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, సీతారాములు,సైదమ్మ, వెంకటయ్య,జిల్లా నగేష్,పంగా అశోక్, పుల్లయ్య, సోమయ్య, కుమ్మరి సైదులు, జానమ్మ, శ్రీను పాల్గొన్నారు.

# చెరువులను నింపేందుకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రత్యేక చొరవ

**మిర్యాలగూడ, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):**

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా తాగునీటి ని విడుదల చేసిన నేపథ్యంలోమిర్యాలగూడ మండలంఐలాపురం, మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామాల చెరువులను డి-30 కాలువ ద్వారా నింపేందుకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రైతులతో కలిసి కాల్వ వద్దకు వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాల చెరువులకు నీటిని విడుదల చేసి నింపేలా అవసరమైన చర్యలుతీసుకోవాలన్నారు. గ్రామాల్లో పర్య టిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుని, గ్రామాల తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు చెరువుల్లో నీరు నిల్వ ఉండేలా కృషి చేశారు.రైతులకు, గ్రామ ప్రజలకు నీటి కొరత తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి చెరువులను నింపాలని ఎమ్మెల్సీ సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సూర్య, రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 33వ వార్డు లొ ఘనంగా బతుకమ్మ సంబరాలు

## - ముఖ్య అతిధిగా హాజరైన

## - సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నర్సయ్య

**భువనగిరి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)**

భువనగిరి మున్సిపాలిటీ కేంద్రం లోని 33వ,వార్డు కౌన్సిలర్ నాకోటి నగేష్ ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ విగ్రహం వద్ద భారీ ఏర్పాట్లతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన భువనగిరి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ





మాట్లాడుతూ,బతుకమ్మ పండుగ విశిష్టతను తెలుసుకొని భవిష్యత్ తరాలకు తెలియజేసేలా మార్గదర్శకంగా ఉండాలని, భారతదేశ,తెలంగాణ సంస్కృతి సంప్రదా యాలను కాపాడుతూ తీరొక్క బతుకమ్మ లను పేర్చి మన సంస్కృతి సంప్రదాయలను ముందు తరాలకు అందించాలని కోరారు.అలాగే వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు మహిళల కొరిక మేరకు ఇంత పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలను ఎన్నడూ లేని విధంగా నిర్వహించడం జరిగిందని బతుకమ్మ అనేది తెలంగాణ సంస్కృతి లొ భాగమని అన్నారు.ఉత్సవాల్లో వార్డు పెద్దలు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లొ జాజుల నగేష్ లక్ష్మీ నారాయణ వార్డు సభ్యులు కొంతం పద్మారెడ్డి, రేగొండ మార్కండేయ, కొండం బుచ్చయ్య గౌడ్, ఏనుగు చిత్తరంజన్ రెడ్డి, చంద్రయ్య గౌడ్,ఈశ్వర్,శివ తదితరులు పాల్గొన్నారు...

# మూసి రోడ్డులో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**నల్లగొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మూసి రోడ్డులో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని దైద రవీందర్ ఆకాంక్షించారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.ప్రారంభాన్ని మరింత వార్తా భాషలో మార్చండి దైద రవీందర్ వ్యాఖ్యలను సంక్షిప్తంగా చేయండి

# రైతులకు శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం - కరెంట్ కోతలతో కన్నీరు

## - గొండ్రియాలలో వాటర్ ట్యాంక్ ఎక్కి రైతుల వినూత్న నిరసన - ఎండిన పొలంలో బైకులతో ఆందోళన

**అనంతగిరి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ ఇవ్వకపోవడంతో పంటలు కళ్లముందే ఎండిపోతుంటే చూస్తూ ఉండలేక రైతులు వాటర్ ట్యాంక్ ఎక్కి వినూత్న నిరసనకు దిగారు. “కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు చావే శరణ్యం“ అంటూ నినాదాలు చేశారు.

**పెట్టుబడి నీళ్లపాలు - ఎండిన పొలాల్లో బైకులతో నిరసన:**

గొండ్రియాలలో రోజుకు 3-4 గంటలు కూడా కరెంటు సరిగా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన కరెంటు కూడా లో వోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయని వాపోయారు. దీంతో ఎకరాల పంటలు పొట్ట దశలోనే ఎండిపోతున్నాయి. లక్షల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టిన పంట చేతికి అందకుండా పోతుండటంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ బాధను ప్రభుత్వానికి తెలిపేందుకు ఎండిన పొలాల్లోనే ద్విచక్ర వాహనాలు నడుపుతూ, 12 గంటల నిరంతర త్రీ ఫేజ్ విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



**ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం:**

ఎన్నికల ముందు అంతరాయం లేకుండా 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక రైతులను పూర్తిగా మరిచిపోయిందని రైతులు మండిపడ్డారు. కరెంటు కోతలతో పాటు, అధికారులు పట్టించుకోకపోవడం, ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని, ఇదే పరిస్థితి కొనసాగితే పంటలతో పాటు రైతుల జీవితాలే ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం



చేశారు.

**వెంటనే పరిష్కరించాలని డిమాండ్:**

రైతుల నిరసనపై స్పందించిన గ్రామ పెద్దలు, వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని 12 గంటల నిరంతర త్రీ ఫేజ్ కరెంటును అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతామని, రహదారి దిగ్బంధం చేస్తామని రైతులు హెచ్చరించారు.

---

# వెలిమినేడులో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చిట్యాల అక్టోబర్ 10 ప్రజా జ్యోతి**

చిట్యాల మండలంవెలిమినేడు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వెంగిలిపువ్వు బతుకమ్మ ఉత్సవాన్ని మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్ర రెడ్డి ఉప సర్పంచ్ అంతట స్వప్న సత్తయ్య గౌడ్ గారు వార్డ్ మెంబర్ నోముల రామకుమార్ పంచాయతీ సెక్రెటరీ తాటికొండ లింగస్వామి గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గారు, మాజీ సర్పంచ్ దేశభైన మల్లమ్మ గారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అంశాల సత్యనారాయణ గారు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ వీరేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కర్నూరి అంజి రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ సహా సెక్రెటరీ గోలి నరేష్ ,ఉపాధ్యక్షులు తాటికొండ సత్యనారాయణ , మాజీ వార్డ్ మెంబర్ అంతటి శోభా రాజు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం, బిజెపి నాయకులు వెల్ది రాఘవ రెడ్డి, మహిళలు పాల్గొనడం జరిగింది



# త్రివేణి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నల్లగొండ, అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను నల్లగొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో గల త్రివేణి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో పండుగ సందడి నెలకొనగా, రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. మహిళల ఆత్మీయత, ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.వైద్య సేవలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలిపారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఆనందాన్ని, ఆత్మీయతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ త్రివేణి, సూర్యకళ, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ ప్రవీణ్, అనూష, విజయ్, పార్వతి, కల్పన, రాధా, నిర్మల, శ్రావణి, అనిత తదితరులు పాల్గొన్నారు.వ్యాసాన్ని 5 పంక్తుల్లో కుదించండిప్రింట్ మీడియా శైలిలో తీర్చిదిద్దండిఫోటో క్యాప్షన్ కూడా జోడించండి



# పొలానికి వెళ్లే దారికి అడ్డంగా చెత్త కుప్పలు వేసిన
# పట్టించుకోని అధికారులు

## - డంపింగ్ యార్డ్ ఉండగా దారిపై చెత్త వేసిన వైనం

**అనంతగిరి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం, కక్షపూరిత వైఖరికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకున్న ర్యాంపును గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఆ దారిలో నడపగా రాంపు ధ్వంసం అయింది. ఇదేంటని ప్రశ్నించినందుకు గ్రామానికి చెందిన రైతు పొలానికి వెళ్లే ఆ దారికి అడ్డంగా చెత్త కుప్పలు వేయించారని ఆరోపణలు వస్తున్నాయి.రైతులు తమ పంటలను తీసుకెళ్లేందుకు, వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఈ దారే ప్రధాన మార్గం కాగా, ఇప్పుడు చెత్త, బురదతో మూసుకుపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదేంటని ప్రశ్నించినందుకే కక్షగట్టి ఉద్దేశపూర్వకంగా తమ పొలం దారిలో చెత్త వేయించారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ఉండగా చెత్త కుప్పను రోడ్లపై వేయడాన్ని రైతులు ఖండించారు.పచ్చని పొలాల మధ్య ఈ చెత్త కుప్పలు దుర్వాసనతో పాటు రోగాలకు కారణమవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై గ్రామ సర్పంచ్, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వెంటనే స్పందించి చెత్తను తొలగించి, రైతుల దారిని పునరుద్ధరించాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# పోలీస్ క్రీడాకారుల ఎంపికలు ప్రారంభం..

## - జోనల్ స్థాయి క్రీడలను ప్రారంభించిన.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):**

5వ తెలంగాణ పోలీస్ క్రీడా పోటీలు2026లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికల్లో భాగంగా నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం యాదాద్రి-వి జోన్ స్థాయి ఎంపికలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రారంభించారు. పోలీస్ సిబ్బందిలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, రాష్ట్రస్థాయి పోటీలకు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయడమే లక్ష్యమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.క్లస్టర్- డి పోటీలు నవంబర్ 3 నుంచి 5 వరకు వరంగల్‌లో, క్లస్టర్-ఈ పోటీలు నవంబర్ 25 నుంచి 28 వరకు నిజామాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జోనల్ స్థాయి ఎంపికల్లో క్రీడాకారుల నైపుణ్యం, శారీరక సామర్థ్యం, ప్రదర్శన ఆధారంగా ఉత్తములను ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సంతోష్, హరిబాబు, శ్రీనుతో పాటు పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.





# గుడిపల్లిలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**దేవరకొండ, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి) :**

గుడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రామాలయం వద్ద, నడింబావిగూడెం 10వ వార్డులో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు, కోలాటాలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీను, 10వ వార్డు సభ్యురాలు శ్రావణ్య, శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి..

## - జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్
## - భూగర్భ జలాలపై ప్రత్యేక దృష్టి..
## - 270 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి..
## - అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశం..

**నల్లగొండ అక్టోబర్ 10,(ప్రజా జ్యోతి):**

ఎల్‌నినో ప్రభావంతో తాగునీరు, వ్యవసాయం, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, వాననీటి సంరక్షణ, బోర్ల పునర్భరణ పనులు చేపట్టాలని సూచించారు. జిల్లాలో 16 మండలాల్లో భూగర్భ జలాలు సగటు కంటే తక్కువగా ఉన్నాయని, గత ఏడాదితో పోలిస్తే జలమట్టం రెండు మీటర్లు తగ్గిందని అధికారులు వివరించారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్వో దశరథ తదితరులు పాల్గొన్నారు.





# శాంతిగూడెంలో దేవీ ఉత్సవాలపై వివాదం.. ప్రతిష్ఠాపనకు ముందే దుర్గామాత విగ్రహం నిమజ్జనం!

## - విగ్రహ ప్రతిష్ఠాపన స్థలంపై రెండు వర్గాల మధ్య విభేదాలు

## - తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలు నిలిపివేత.. భక్తుల్లో నిరాశ





**దేవరకొండ, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి) :**

డిండి మండలం శాంతిగూడెంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన స్థలంపై రెండు వర్గాల మధ్య తలెత్తిన విభేదాలు వివాదానికి దారితీశాయి. ఒక వర్గం ముత్యాలమ్మ గుడిలో విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని పట్టుబట్టగా, మరో వర్గం గ్రామం మధ్యలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వివాదం ముదిరి ఘర్షణకు దారితీసింది. దీంతో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన జరగకముందే నిమజ్జనం చేయడంతో అమ్మవారు పూజలకు నోచుకోలేదు. తొమ్మిది రోజులపాటు నిర్వహించాల్సిన నవరాత్రి ఉత్సవాలు నిలిచిపోయాయి. దేవీ ఉత్సవాల నిర్వహణపై నెలకొన్న వివాదంతో భక్తులు తీవ్ర అసంతృప్తి, నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విభేదాలను పక్కనపెట్టి, ఐకమత్యంతో ఉత్సవాలు నిర్వహించి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మండలంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

## - పూల పండుగతో పులకిస్తున్న పలు గ్రామాలు

**నిడమనూరు ,అక్టోబర్10(ప్రజాజ్యోతి) :**

బతుకమ్మ పండుగ వేడుకలతో నిడమానూరు మండలంలోని అన్ని గ్రామాలతో పాటు, మండల కేంద్రంలోని పలు వీధులు సందడిగా మారాయి. గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తొలిరోజు అయిన ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులు ఇంటి ముందు ముగ్గులు, గుమ్మాలకు మామిడి తోరణాలుకట్టి,రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి పూలతో మన ప్రకృతి సంస్కృతిని చాటుతూ, పూలనే దేవతగా కొలుస్తూ మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం కాగానే వాడల్లోని బతుకమ్మల చుట్టూ చేరి, వలయంగా నిలబడి ఆటపాటలతో అలరించారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బారెడ్డి అనుషారెడ్డి, సమత, బారెడ్డి పద్మ, షెయినీ,మహిళలు, చిన్నారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# బి-స్మాట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న మదర్ తెరిసా స్కూల్ టీచర్ కె. అనిత

**రామన్నపేట అక్టోబర్ 10( ప్రజా జ్యోతి)**






బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బి-స్మాట్) ఆధ్వర్యంలో యాదాద్రి-భువనగిరి జిల్లాలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మదర్ తెరిసా హై స్కూల్, రామన్నపేటకు చెందిన ఉపాధ్యాయురాలు కె. అనిత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అక్టోబర్ 02న భువనగిరిలోని వివేరా హోటల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నందుకు గాను ఆమెకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మార్టిన్ ఆమెను అభినందించినారు.



# ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్

**నల్లగొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

చింతపల్లి మండలం గోడుకొండ్ల (మాల్) గ్రామంలో స్థానిక సర్పంచ్ కాసగొని వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కేతావత్ బిల్యా నాయక్‌తో పాటు బొడ్డు మధు, పోలేపల్లి నరేష్, ఆకుతోట నరసింహ, కాసగొని యాదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం నుండి తప్పించేందుకు ప్రయత్నిస్తూ...

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**మిర్యాలగూడ, అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**



పరోపకారం కోసం ప్రయత్నిస్తూ.. ప్రాణాలు పోగొట్టుకున్న యువకుడి విషాదాంతం దామరచర్ల మండల కేంద్రంలో శనివారం జరిగింది. బంధువులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రమైన దామరచర్లకు చెందిన మల్ రెడ్డి నరేష్ రెడ్డి (26) డిగ్రీ పూర్తి చేసుకొని వ్యవసాయ పనులు చూసుకుంటున్నాడు. శనివారం జాన్ పహాడ్ రోడ్డుపై ట్రాన్స్ ఫార్మర్ నుండి రోడ్డు యువతల వైపు ఉన్న వ్యవసాయ మోటారుకు సర్వీస్ వైర్ అనుసంధానం చేసి ఉంది. గుర్తుతెలియని వాహనం తీగకు తగిలి కట్ అయ్యి రోడ్డుపై సర్వీస్ వైర్ పడి ఉంది. కరెంటు యధావిధిగా సరఫరా అవుతుంది. ఈ క్రమంలో పొలం పనులు ముగించుకొని బైక్ పై ఇంటికి వస్తున్న నరేష్ రెడ్డి రోడ్డుపై సర్వీస్ వైర్ తెగిపడి ఉండటంతో గమనించాడు. ఎవరికైనా విద్యుత్ షాక్ కొడుతుందేమో అని ఆలోచించి దానిని రోడ్డు పక్కకు వేసేందుకు ప్రయత్నిస్తూ మట్టికుప్పపై కాలుజారి పడిపోవడం తో అవే విద్యుత్ వైర్లు యమపాషాలుగా మారి కరెంటు షాక్ తో అక్కడికక్కడే చనిపోయాడు. ఎదిగిన కొడుకు విద్యుత్ షాక్ తో మరణించడంతో తల్లిదండ్రులు బంధువులు కన్నీరు మున్నీరుగా వినిపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉపకారం చేసేందుకు ప్రయత్నించి అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరిని కలచివేసింది. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బంధువులు తెలిపారు.

# దేవరకొండలో మళ్లీ రవీంద్ర కుమార్ హవా!



### - కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి ఉందంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

**దేవరకొండ, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి) :**

నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ రాజకీయ కార్యకలాపాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఓటమి తర్వాత కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, విద్యుత్, తాగునీరు, రహదారుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని చెబుతున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 70కి పైగా సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించామని పేర్కొంటూ, నియోజకవర్గంలో పార్టీ బలం పెరుగుతోందని ధీమా వ్యక్తం చేస్తున్నాయి.రాబోయే ఎన్నికల్లో దేవరకొండలో తిరిగి పట్టు సాధించడమే లక్ష్యంగా రవీంద్ర కుమార్ ముందుకు సాగుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ప్రజల ఆదరణపై స్పష్టతకు స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతే కీలకం కానున్నాయి.

# నకిరేకల్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

### - బతుకమ్మలకు తొలి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై బతుకమ్మలకు తొలి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఆడపడుచులకు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల







మధ్య ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు.